# కార్యగ్రంథపు సంక్షిప్త వర్ణన (అధ్యాయాలు 1-28)

అపొస్తలుల కార్యగ్రంథంలోని తొలి పన్నెండు అధ్యాయాల్లో ఉన్న ప్రముఖ సంఘటనలు ఉండే స్థలాలను కనుగొనడానికి ఈ ఔట్‌లైన్ సహాయపడుతుంది. మిగిలిన అధ్యాయాలకు సంబంధించిన ఔట్‌లైన్ వచ్చే సంచికలో ప్రత్యక్షమౌతుంది.

I. యెరూషలేములోని సాక్షులు (1–7).
  A. అధ్యాయం 1: వేచియుండు కాలం.
    1. పరిచయ వాక్యం (1-2 వచ.).
    2. ఆరోహణం (3-11 వచ.).
    3. యెరూషలేములో వేచియుండడం (12-14 వచ.).
    4. యూదా స్థలం పూరించడం (15-26 వచ.).
  B. అధ్యాయం 2: సంఘం స్థాపింపబడింది.
    1. శక్తి వచ్చింది (1-13 వచ.).
    2. తొలి సువార్త ప్రసంగం (14-36 వచ.).
    3. మొదటిగా మారినవారు (37-41 వచ.).
    4. తొలి సంఘపు క్లుప్త సమాచారం (42-47 వచ.).
  C. అధ్యాయం 3: సువార్త ప్రసంగింపబడింది.
    1. కుంటివాడు బాగుచేయబడ్డాడు (1-11 వచ.).
    2. ముగింపబడని ప్రసంగం (12-26 వచ.).
  D. అధ్యాయం 4: శ్రమపెట్టబడడానికి ప్రారంభం.
    1. పేతురు యోహానులు బంధింపబడ్డారు (1-31 వచ.).
    2. వారికి కలిగినదంతయు సమృద్ధిగా ఉండింది (32-37 వచ.).
  E. అధ్యాయం 5: సంఘ క్రమశిక్షణ - మరింత శ్రమ
    1. సంఘ క్రమశిక్షణకు తొలి సంభవం (1-11 వచ.).
    2. పలుకుబడి పెదిగింది (12-16 వచ.).
    3. శ్రమపెట్టబడడం అధికమయ్యింది (17-42 వచ.).
  F. అధ్యాయం 6: తొలిపరిచారకులను ఎన్నుకొనడం.
    1. సంఘ ఐక్యతకు ముప్పువాటిల్లింది; ఏడుగురు పరిచారకులు

ఏర్పరచబడ్డారు (1-7 వచ.).

2. ఆ పరిచారకుల్లో ఒకడైన (స్తెఫను) పట్టబడ్డాడు (8-15 వచ.).

G. అధ్యాయం 7: తొలి క్రైస్తవ హతసాక్షి.

1. స్తెఫన్ తన పక్షంగా వాదించుకొన్నాడు: యూదుల చరిత్ర మరోసారి చెప్పబడింది (1-53 వచ.).
2. స్తెఫను మరణం (54-60 వచ.).

**II.** మిగిలిన పాలస్తీనాలో – సాక్షులు (8–12).

A. అధ్యాయం 8: సంఘం చెదరగొట్టబడింది.

1. పౌలు సంఘాన్ని హింసించాడు (1-4 వచ.).
2. ఫిలిప్పు సమరయకు వెళ్ళాడు (5-25 వచ.).
3. ఐతియొపీయా నపుంసకుడు మార్చబడ్డాడు (26-40 వచ.).

B. అధ్యాయం 9: హింసించినవాడు మార్చబడ్డాడు - పేతురుయొక్క ప్రయాణం సూచింపబడింది.

1. సౌలు మార్చబడటం (1-18 వచ.).
2. సౌలు యొక్క తొలి కార్యలు (19-31 వచ.).
3. పేతురు యొక్క ప్రయాణం (32-43 వచ.).

C. అధ్యాయం 10: అన్యజనులకు సువార్త ప్రకటింపబడింది

1. కొర్నేలి (అన్యజనుడు) పేతురును పిలిపిస్తాడు (1-8 వచ.).
2. పేతురుకు కలిగిన దర్శనం (9-23 వచ.).
3. కొర్నేలి, అతని యింటివారు మార్చబడ్డారు (24-48 వచ.).

D. అధ్యాయం 11: అన్యజనులకు సువార్త ప్రకటింపబడింది (2).

1. పేతురు విమర్శకులను ఒప్పించాడు (1-18 వచ.).
2. అన్యజనులకు సువార్త ప్రకటింపబడడం యింకా కొనసాగింది (19-26 వచ.).
3. అన్యజనులు యూదులకు సహాయంచేశారు (27-30 వచ.).

E. అధ్యాయం 12: ప్రార్థన యొక్క శక్తి.

1. మొదటిగా చంపబడిన అపొస్తలుడు (యాకోబు) (1-2 వచ.).
2. హేరోదు పేతురును చెరసాలలో వేయించాడు (3-5 వచ.).
3. దేవుడు ప్రార్థనలకు జవాబిస్తారు (6-17 వచ.).
4. హేరోదుయొక్క మరణం (18-24 వచ.).
5. బర్నబా, సౌలులు తిరిగి సిరియాలోని - అంతియొకయకు వస్తారు (25 వ.).

**III.** భూదిగంతములవరకు సాక్షులు (13–28)

**A.** పౌలు యొక్క సువార్త ప్రయాణాలు (13-21)

1. అధ్యాయం 13: పౌలు యొక్క తొలి సువార్త ప్రయాణం (1).
   a. పౌలు, బర్నబాలు పరిశుద్ధాత్మచే ఏర్పరచుకొన బడ్డారు (1-3 వచ.).
   b. అంతియొకయనుండి సిరియాలోని కుప్రకు (4వ.).
   c. కుప్రలో: సలామి, పాపు - పట్టణాల్లో (5-12 వచ.).
   d. పెర్గేకు (13 వ.).
   e. పిసిదియలోని అంతియొకయకు (14-52 వచ.).
2. అధ్యాయం 14: పౌలు యొక్క తొలి సువార్త ప్రయాణం (2).
   a. ఈకొని (1-6 వచ.).
   b. లుస్త్రలో (7-20 వచ.).
   c. దెర్బే వద్ద (21వ.).
   d. (మరు ప్రయాణం) తిరిగి వచ్చేమార్గం (21-28 వచ.).
3. అధ్యాయం 15: యెరూషలేములో కాన్ఫెన్స్ (చర్చ) పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణం (1)
   a. అన్యజనులలోనుండి వచ్చిన క్రైస్తవుల మీద మోషే ధర్మశాస్త్రాన్ని బంధించడం లేక మోపడం (1-2 వచ.).
   b. యెరూషలేములో చర్చ ; వ్రాయబడిన ఉత్తరం (3-29 వచ.).
   c. సిరియాలోని అంతియొకయకు పౌలును, బర్నబాయు తదితరులు ఆ ఉత్తరాన్ని తీసికొని రావడం (30-35 వచ.).
   d. స్థాపించబడిన సంఘాలను దర్శించాలనే కోర్కె; పౌలు బర్నబాల మధ్య అనంగీకారం (36-39 వచ.).
   e. పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణంలో పౌలు, సీలలు బయలు దేరడం (40-41 వచ.).
4. అధ్యాయం 16: పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణం.
   a. ప్రయాణానికి తోడుగా మరియొకడు (తిమోతి 1-3 వచ.).
   b. ''పట్టణముల గుండా'' (4-5 వచ.).
   c. త్రోయకు: ''మాసిదోనియ పిలుపు''(16-10 వచ.).
   d. ఓడలో మాసిదోనియకు వెళ్లడం (11, 12 వచ.).
   e. ఫిలిప్పీలో: లూదియ, ఆమె యింటివారి మార్పు (13-15 వచ.).
   f. ఫిలిప్పీలో: దయ్యము పట్టిన పిల్లను బాగుచేయడం - చెరసాలలో వేయబడడం (16-24 వచ.).
   g. ఫిలిప్పీలో: చెరసాల నాయకుడు, అతని యింటివారి మార్పు (25-34 వచ.).
   h. ఫిలిప్పీలో: చెరసాలనుండి విడిపింపబడడం (35- 40 వచ.).

5. అధ్యాయం 17: పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణం.
   a. థెస్సలోనీకకు (1-10 వచ.).
   b. బెరయకు: ఉత్తమమైన మనస్సుగల జనులు (11-15 వచ.).
   c. ఏథెన్సుకు: పౌలు - ఆత్మయందు తీవ్రపడి (16- 21 వచ.).
   d. ఏథెన్సులో: అరేయొపగు (Mars' Hill) మీద ప్రసంగం (22-34 వచ.).
6. అధ్యాయం 18: పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణం (4)- పౌలు యొక్క మూడవ ప్రయాణం (1).
   a. కొరింథులో ఒక సంవత్సరం ఆరు నెలలు (1-17 వచ.).
   b. ఎఫెసులో ఆగి , సిరియాలోని అంతియొకయకు చేరడం (18-22 వచ.).
   c. మూడవ సువార్త ప్రయాణం యొక్క ఆరంభం (23 వ.).
   d. విద్వాంసుడైన సువార్తికుని పరిచయం (అపొల్లో) (24-28 వచ.).
7. అధ్యాయం 19: పౌలు మూడవ సువార్త ప్రయాణం (2).
   a. ఎఫెసులో: 12 మంది శిష్యులు తిరిగి ముంచడం పొందారు (1-7 వచ.).
   b. ఎఫెసులో: పౌలు యొక్క సువార్త ఏర్పాట్లు (18-22 వచ.).
   c. ఎఫెసులో: విరోధులు (23-41 వచ.).
8. అధ్యాయం 20: పౌలు మూడవ సువార్త ప్రయాణం (3).
   a. మాసిదోనియ - గ్రీసును దర్శించడం - మాసిదోనియాకు తిరిగి వెళ్లడం తరువాత త్రోయకు రావడం (1-6 వచ.).
   b. త్రోయలో: ప్రభువు దినపు కూడిక (7-12 వచ.).
   c. యెరూషలేము మార్గంలో (13-16 వచ.).
   d. మిలేతులో: ఎఫెసీ పెద్దలతో తీవ్రంగా మాట్లాడడం (17-38 వచ.).
9. అధ్యాయం 21: పౌలు మూడవ సువార్త ప్రయాణం (4)- యెరూషలేములో పౌలు బంధింపబడడం.
   a. యెరూషలేముకు - తూరు తొలమాయి, కైసరయ (1-17 వచ.).
   b. పౌలు విమర్శింపబడకుండ తప్పించుకొనడం (18-26 వచ.).
   c. పౌలు బంధింపబడడం (27-36 వచ.).
   d. నిర్దోషత్వాన్ని నిరూపించుకొనే అవకాశం (37-40 వచ.).

**B.** పౌలు యొక్క చెరసాల, రోమాకు పయనం (22-28).

1. అధ్యాయం 22: పౌలు యొక్క యెరూషలేము చెర (1).
   a. పౌలు నిర్దోషత్వాన్ని రుజువు చేసికొనడం (1-22 వచ.).
   b. బిత్తర పోయిన సేనాధిపతి (23-30 వచ.).
2. అధ్యాయం 23: యెరూషలేములో పౌలు చెర (2) - కైసరయలో పౌలు

చెర (1).
   a. సభవారి యెదుట పౌలు (1-10 వచ.).
   b. ప్రోత్సాహకరమైన దర్శనం (11వ.).
   c. చంపాలనే కుట్ర బయట పడింది (12-22 వచ.).
   d. పౌలు కైసరయకు కొనిపోబడడం (23-35 వచ.).

3. అధ్యాయం 24: కైసరయలో పౌలు చెర (2).
   a. ఫేలిక్సు ఎదుట తీర్పు (1-23 వచ.).
   b. ''నాకు సమయమున్నప్పుడు'' - ఫేలిక్సు మారలేదు (24-27 వచ.).
4. అధ్యాయం 25: కైసరయలో పౌలు (3).
   a. ఫేస్తు ఎదుట పౌలు తీర్పు - కైసరుకు అప్పగించుకున్నాడు (1-12 వచ.).
   b. కైసరయకు యిద్దరు చూడవచ్చిన వారు; సువార్త ప్రకటించడానికి యింకొక అవకాశం (13-27 వచ.).
5. అధ్యాయం 26: కైసరయలో పౌలు చెర (4).
   a. అగ్రిప్ప రాజు మొదట తానెందుకు మారాడో పౌలు తెలిజేశాడు (1-27 వచ.).
   b. ''ఇంతత్వరగా'' ... అగ్రిప్ప రాజు మార్పు పొందక పోవడం (28-30 వచ.).
   c. తరువాత ఆగినచోటు - రోము (30-32 వచ.).
6. అధ్యాయం 27: రోముకు పౌలు ప్రయాణం (1).
   a. ప్రయాణం ప్రారంభమౌతుంది (1-8 వచ.).
   b. పౌలు చేత హెచ్చరించబడ్డాడు (9-12 వచ.).
   c. సముద్రంలో సాహస కృత్యాలు (13-44 వచ.).
7. అధ్యాయం 28: రోముకు పౌలు ప్రయాణం (2).
   a. ద్వీపంలో సాహస కృత్యాలు (మిలితే) (1-10 వచ.).
   b. ప్రయాణం కొనసాగింది; రోముకు చేరారు (11-16 వచ.).
   c. తీర్పుకు కావలిలో ఉంచబడ్డారు (17-31 వచ.).

**ముగింపు:**

విజయవంతపు గుర్తుతో కార్యగ్రంథం ముగింపబడుతోంది. ''పౌలు రెండు సంవత్సరములు పూర్తిగా తన అద్దె యింట కాపురముండి, తన యొద్దకు వచ్చు వారినందరిని సన్మానించి ఏ ఆటంకములేక పూర్ణ ధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు, ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను'' (28:30-31).

# కార్యగ్రంథం యొక్క కాలక్రమానుసారమైన సంభవాలు

సంఘం యొక్క ఆరంభదినాల్లోని (Dates) విశేష కాలాలనుగూర్చి నిశ్చయంగా చెప్పడానికి మనకు లభ్యమయ్యే వర్తమానం తక్కువ. కార్యగ్రంథంలోని తొలిభాగానికి సంబంధించి, జాగరూకతగల పండితుల్లో సహితం భేదం కన్పిస్తుంది. రెండవ భాగం విషయాల్లోనైతే, కార్యగ్రంథంయొక్క చరిత్రను ప్రపంచ సంబంధమైన వాస్తవాలకు ముడిపెట్టవచ్చును గనుక, జాగరూకతగల పండితులు కొద్ది సంవత్సరాల తేడాతో నిలుస్తారు.

1. మొదటి పెంతెకొస్తు, 30.[1]
2. యెరూషలేములోని సంఘం చెదరిపోవడం - యెరూషలేం వెలుపల సువార్త కార్యక్రమం (సమరయ్యులు, నపుంసకుడు), ప్రారంభమవ్వడం, 33-34.
3. తార్సువాడైన సౌలు మార్పు, 34-35.
4. దమస్కునుండి సౌలు తప్పించుకొని వెళ్లడం, 37.
5. యెరూషలేం వెలుపల సువార్త కొనసాగడం (కొర్నేలి మార్పు, అంతియొకయలో సంఘ స్థాపన, వగైరాలు), 34-43.
6. యాకోబు చంపబడడం- అద్భుత రీతిగా పేతురు చెరలోనుండి తప్పింపబడడం-హేరోదు అగ్రిప్ప I, మరణం 44.
7. యెరూషలేముకు కరువులో సహాయం, 46.
8. పౌలు యొక్క తొలి సువార్త ప్రయాణం, 46-48.
9. యెరూషలేము ఆలోచన సభ, 49.
   *గలతీయులకు వ్రాయబడిందా?* 48-49.
10. యూదులు రోమునుండి తరుమబడ్డారు, 49.
11. పౌలు రెండవ సువార్త ప్రయాణం, 49-52.

థెస్సలొనీకయులకు మొదటి పత్రిక కొరింథీనుండి వ్రాయబడింది, 50. 2థెస్సలొనీక-కొరింథీనుండి, 50-51.

12. పౌలు మూడవ సువార్త ప్రయాణం-యెరూషలేమును సందర్శించడం, 52-57.

(కొందరు గలతీయుల పత్రికను యిక్కడ పెడతారు).

1కొరింథీయులు - ఎఫెసునుండి వ్రాయబడింది, 54-55.

2కొరింథీయులు - మాసిదోనియనుండి, 55-56.

రోమీయులకు - కొరింథీనుండి, 56.

13. పౌలు బంధింపబడి యెరూషలేములోను - కైసరయలోను చెరసాలలో పెట్టబడడం, 57-59.
14. పౌలు రోమా ప్రయాణం, 59-60.
15. పౌలు రోమాలో మొదటి చెరసాల, 60-62.

*ఎఫెసీయులకు రోమునుండి.*
*కొలొస్సయులకు రోమునుండి.*
*ఫిలేమోనుకు రోమునుండి.*
*ఫిలిప్పీయులకు రోమునుండి.*

**–యిక్కడ అపొస్తలుల గ్రంథం అంతం అవుతుంది–**

16. చెరనుండి పౌలు విడుదల (స్పెయిన్‌కు యితర స్థలాలకు ప్రయాణం), 63-66(?).

*1తిమోతి మాసిదోనియనుండి వ్రాయబడింది,* 64-65(?).

*తీతు మాసిదోనియనుండి వ్రాయబడింది,* 65-66 (?).

17. పౌలు తిరిగి బంధింపబడి చంపబడ్డాడు, 66-67 (?).

*2తిమోతి రోమునుండి వ్రాయబడింది,* 66-67(?).

---

సూచనలు

[1]ముందటి వ్యాఖ్యాన కర్తలు - అపొ. 2లోని సంభవాలు క్రీ.శ. 33లేక 34గా సూచించారు. యేసు జననుండి విశేషకాలాలను గుర్తించ మొదలు పెట్టినప్పుడు, వారు తప్పు జనాభా లెక్కలతో ప్రారంభించారు. ఈ జనభా లెక్కలకు కొన్ని సంవత్సరాలకు ముందు - అంటే యోసేపు మరియలను బెత్లెహేమునకు నడిపించిన దానికి కొన్ని సంవత్సరాల ముందు సంగతిని ఉపయోగించారు. అందువలన మన క్యాలండరులోనుండి మూడు, లేక నాలుగు సంవత్సరాలు తొలిగించబడ్డాయి. ప్రభువు జన్మించిన తరువాత రమారమి 33సం.లకు ఈ మొదటి పెంతెకొస్తు వచ్చింది. జరిగిన పొరపాటును బట్టి, మన క్యాలండరులో ఆ విశేషకాలం క్రీ.శ. 30గా యివ్వబడింది.